క్లుప్తంగా

డిమాండ్లు నెరవేర్చండి



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న జీపీ కార్మికులు

సిరిసిల్లటౌన్: గ్రామపంచాయతీ కార్మికుల డిమాండ్లు నెరవేర్చాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి అన్నల్‌దాస్ గణేశ్ కోరారు. యూనియన్ ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్ ఎదుట చేపట్టిన ధర్నాలో మాట్లాడారు. గ్రామపంచాయతీ సిబ్బంది బకాయి వేతనాలకు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి, గ్రీన్ చలాన్ ద్వారా వేతనాలు అందివ్వాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు కేటగిరీల వారీగా చెల్లించాలని, జీవో నెంబర్ 51ని సవరించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. పంచాయతీ సిబ్బంది అందరికీ ఉద్యోగ భద్రత కల్పించి, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5లక్షలు చెల్లించి, ఇన్సూరెన్స్ ఈఎస్ఐపీ సౌకర్యం కల్పించాలని కోరారు. డిమాండ్లను పరిష్కరించకపోతే జనవరి 4 తర్వాత నిరవధిక సమ్మె చేపట్టనున్నట్లు హెచ్చరించారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎగమంటి ఎల్లారెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి గురి జాల శ్రీధర్, జీపీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, అంజాగౌడ్, మల్లయ్య, నర్సయ్య, లోకిని శ్రీనివాస్, న్యాత నర్సయ్య, రాజశేఖర్, అనిల్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌వోసీలు మంజూరు

వేములవాడ: నియోజకవర్గ పరిధిలోని పలువురు అనారోగ్యంతో చికిత్స నిమిత్తం ఆస్పత్రిలో చేరగా ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ స్పందించి ఎల్‌వోసీలు మంజూరు చేయించారు. కోనరావుపేట మండలం నిమ్మపల్లికి చెందిన శిరీష అత్యవసర వైద్య చికిత్స కోసం రూ.2.50 లక్షలు, గంభీరావుపేట మండలం దమ్మన్నపేటకు చెందిన గాదం ప్రిన్సికు రూ.1.50 లక్షలు, కథలాపూర్ మండల కేంద్రానికి చెందిన వి.రమకు రూ.1.50 లక్షలు, ముత్తయ్యకు రూ.1.75 లక్షల ఎల్‌వోసీలు మంజూరుచేయించారు.

విద్యార్థుల క్షేత్రస్థాయి సందర్శన



కోనరావుపేట: మండలంలోని మామిడిపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు శనివారం పొలం బాట పట్టారు. క్షేత్ర సందర్శనలో భాగంగా శనివారం పాఠశాలలో చదువుతున్న 8,9, పదో తరగతి విద్యార్థులు గ్రామంలోని పంట పొలాలను సందర్శించారు. వ్యవసాయ పనులు, (నాటువేయటం) ఆధునిక పద్ధతులు, పనిముట్ల ఉపయోగం, వ్యవసాయం పద్ధతులను తెలుసుకున్నారు. పంటమార్పిడి, మిశ్రమ పంటలు, నీటిపారుదల పద్ధతులను గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కె. శ్రీనివాస్, ఉపాధ్యాయులు.సదానందం, పి.రవి, రమేశ్చ, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప పడిపూజ



అయ్యప్ప పడిపూజలో భక్తులు

గంభీరావుపేట: మండల కేంద్రంలోని అయ్యప్పస్వామి పడిపూజను శనివారం ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప స్వాములు ఉదయం ప్రత్యేక పూజలు చేశారు. అయ్యప్ప నామస్మరణతో మాలధారులు భక్తిగీతాలు ఆలపించారు. మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం పడిపూజలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.

శబరిమలకు అయ్యప్ప స్వాములు

తంగళ్లపల్లి: మార్కండేయ సన్నిధానం తంగళ్లపల్లి అయ్యప్ప స్వాములు శనివారం ఉదయం శబరిమల యాత్రకు బయలుదేరి వెళ్లారు. రాచ విద్యాసాగర్ గురుస్వామి వద్ద ఆశీర్వాదం తీసుకొని శబరిమలకు వెళ్లారు. కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

విష పురుగులతో భయాందోళన

వేములవాడఅర్బన్: వేములవాడ మండలం ఆరెపల్లి గ్రామం మిడ్ మానేరు ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్‌ను ఆనుకొని ఉండటంతో నీటిలోని విష సర్పాలు ఇళ్లలోకి వస్తున్నాయని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. శనివారం రాత్రి పెంజర పాము ఇళ్లలోకి రావడంతో గ్రామస్తులు భయభ్రాంతులకు గురయ్యారు. రాత్రి అయిందంటే విష సర్పాలతో భయాందోళన చెందుతున్నామని గ్రామస్తులు పేర్కొన్నారు.

పలువురిపై కేసు

తంగళ్లపల్లి: మండలంలోని బాలమల్లుపల్లెలో ఎలాంటి అనుమతులు లేకుండా రాత్రి 12 గంటల వరకు డీజే నిర్వహించి పబ్లిక్ న్యూసెన్స్ చేసిన వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రామ్మోహన్ తెలిపారు. డీజే ఓనర్ కందికట్ల సాయి, నల్లవేణి రమేశ్, శ్రీనివాస్, అనిమట్ల సురేందర్ రెడ్డి, చెలుకల రాజశేఖర్, మరికొందరిపై కేసు నమోదు చేసి డీజే సెటప్‌ను సీజ్‌చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.

క్రేజీ కేక్స్..

- న్యూ ఇయర్ వేడుకలకు ఆకర్షణీయమైన కేకులు సిద్ధం
- కేక్ తయారీలో లేటేస్ట్ డిజైన్లు
- రుచి..శుచిగా..
- ఉపాధి బాటలో కేక్ మేకర్స్

సండే స్పెషల్

సిరిసిల్లటౌన్: చూడగానే అందంగా.. తింటే రుచిగా.. ముట్టుకుంటే నోరూరించే కేకులను సిరిసిల్లలో క్రిస్మస్, న్యూ ఇయర్ వేడుకలకు బేకరీ నిర్వాహకులు వెరైటీ డిజైన్లలో సిద్ధంచేశారు. అన్ని ఫ్లేవర్స్‌లో తయారవుతున్న కేకులు కస్టమర్లను ఆకట్టుకుంటున్నాయి. ఫెస్టివల్స్, నయా వేడుకల జోష్ కోసం అందమైన డిజైన్లలో తయారు చేసిన కేక్‌లపై సండే స్పెషల్ కథనం..

తింటే వహ్వా అనిపించే కేక్‌లను బేకరీ మాస్టర్స్ వీటిని ఆకట్టుకునే కొత్తకొత్త డిజైన్లలో తయారు చేస్తున్నారు. బెంగళూరు, హైదరాబాద్, మహారాష్ట్ర తదితర ప్రాంతాల నుంచి వచ్చిన మాస్టర్స్ పట్టణంలో బేకరీలు నిర్వహిస్తూ కేకుల ద్వారా ఉపాధి పొందుతున్నారు. చిన్న పిల్లలను ఆకట్టుకునేలా క్రిస్మస్‌కు స్పెషల్ డిజైన్లు, న్యూ ఇయర్‌కోసం బట్టర్ ఫ్లై, బార్బీడాల్, హార్ట్‌షేప్, మిక్కీమౌస్, బెన్‌టెన్ వంటి డిజైన్లలో తయారు చేస్తున్నారు. రాజకీయ పార్టీల రంగులతో, సంపన్నుల నుంచి సాధారణ కుటుంబాలు వినియోగించే రీతిలో ధరలకు అనుగుణంగా వేలాది రకాల్లో ఉంటున్నాయి.

పెరిగిన డిమాండ్

ప్రస్తుతం న్యూఇయర్ వేడుకలతో కేక్స్‌కు డిమాండ్ పెరిగింది. గతంలో ప్రత్యేక రోజుల్లోనే కేక్‌లకు డిమాండ్ ఉండేది. మారిన కాలానుగుణంగా ఇప్పుడు ప్రతి వేడుకల్లో కేక్‌ల వాడకం తప్పనిసరైంది. ట్రెండ్‌కుఎ తగ్గట్టు సిరిసిల్లలో కేక్‌లు తయారు చేస్తున్నారు. క్రిస్మస్, కొత్త ఏడాది వేడుకల్లో వీటి విని యోగం ప్రత్యేకం. ప్రత్యేక ఫ్లేవర్స్‌లో క్రిస్మస్, న్యూ ఇయర్ వేడుకల కోసం కేక్ మేకర్స్ అరకిలో బరువు మొదలుకొని యాభై కిలోల వరకు వివిధ డిజైన్లలో కేకులు పట్టణంలోనే ట్రెండ్‌కు తగ్గట్టు తయారు చేశారు. సాధారణ కేకులు, కిలోకు రూ. 250 మొదలుకొని రూ. 500 వరకు, కూల్ కేక్స్ కిలోకు రూ.500 మొదలుకుని రూ. 3,600 వరకు ధరలున్నాయి. జిల్లాకేంద్రంలో కేక్‌ల వాడకం పెరగడంతో మాస్టర్స్ కూడా నిరంతరంగా ఉపాధి పొందుతున్నారు.



నయా..సందడి

పట్టణంలో వారం ముందుగానే న్యూ ఇయర్ వేడుకల జోష్ కనిపిస్తోంది. ఒకేసారి ఆర్డర్లు రావడంతో తయారీదారులు బిజీ అయ్యారు. పట్టణంలోని అన్ని కేక్ మేకింగ్ బేకరీలు ఉండగా వీటి నుంచి జిల్లావ్యాప్తంగా అన్ని మండలాలకు స్టాకును సరఫరా చేస్తున్నారు. కొత్త ఏడాది వేడుకలు సమీపించడంతో కేకుల ఆర్డర్లతో బేకరీలు సందడిగా మారాయి. గాంధీరోడ్, గోపాల్‌నగర్, కొత్తబస్టాండ్, వెంకంపేట, బీవైనగర్‌తో పాటు మరో 40 చిన్న బేకరీలు పట్టణంలోని అన్ని ఏరియాల్లో విస్తరించాయి. వీటిలో పది మంది మాస్టర్స్‌తో సహా మరో వందమంది సహాయకులు పనిచేస్తున్నారు. పార్ట్ టైం పని కావడంతో పలువురు యువకులు పొద్దంతా కళాశాలకు వెళ్తూ రాత్రి వేళలు, సెలవు రోజుల్లో కేక్‌ల తయారీలో నిమగ్నమవుతున్నారు.



గంటలోనే తయారు చేసిస్తాం..



కస్టమర్లు కోరిన డిజైన్లలో కేక్స్ కేవలం గంటలోపే తయారు చేస్తున్నాం. కేక్‌లపై క్రీమ్‌తో డిజైన్లు వేయడం సొంతంగా నేర్చుకున్నా. డిసెంబర్ 31 కోసం కేక్‌లు సిద్ధం చేశాం. అన్ని వెరైటీల కేక్స్, ఆన్‌లైన్‌లో కనిపించే వెరైటీ కేక్స్‌ను ఆర్డర్లను బట్టి తయారు చేసి ఇస్తున్నాం.

– పవన్, బేకరీ మాస్టర్

అన్ని వెరైటీల్లో



కేక్స్ అన్ని వెరైటీల్లో అందిస్తున్నాం. ఎన్నో ఏళ్లుగా సిరిసిల్లలో చాలా వందలాది డిజైన్లలో కేకులు తయారు చేస్తున్నాం. కస్టమర్ల అభిరుచుల మేరకు అన్ని ఫ్లేవర్స్‌లో కేక్స్ అందిస్తున్నాం. ప్రజల నుంచి మంచి ఆదరణ ఉంది. పేస్ట్రీలు (కూల్‌కేక్స్), సాధారణ కేకులు, బ్రెడ్ కేక్స్ ఉన్నాయి.

– శ్రీనివాస్, బేకరీ నిర్వాహకుడు



వేములవాడ: వేములవాడ రాజన్న కల్యాణకట్టలో కేశఖండన చేసుకునే క్రమంలో టికెట్ తీసుకుని తలనీలాలు సమర్పించుకోవాలని, ఎవరైనా నాయీ బ్రాహ్మణులు బలవంతంగా డబ్బులు అడిగితే లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయడంతోపాటు అధికారికి ఫోన్ చేయాలంటూ ఏర్పాటు చేసిన బోర్డుపై ఫోన్ నంబర్ మాయమైంది. శనివారం రాజన్నను దర్శించుకునేందుకు వచ్చిన భక్తులు తాము ఎవరికి ఫోన్ చేయాలి సారూ అంటూ ప్రశ్నిస్తున్నారు. ఆలయ అధికారులు డిజిటల్ బోర్డులు ఏర్పాటు చేయాలని భక్తులు కోరుతున్నారు. ఈ విషయమై ఆలయ అధికారిని వివరణ కోరగా బోర్డుపై ఫోన్ నంబర్ మరోసారి రాయిస్తామని తెలిపారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి : ఈవో వినోద్ రెడ్డి
సెల్ నంబర్ : 9491000743

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626



ఇది మిషన్ భగీరథ లీకేజీ నీరే.!

వేములవాడఅర్బన్: ఈ చిత్రంలో కనిపించేది కాలువ ద్వారా పొలానికి నీరు వదిలారు అనుకుంటే పొరబాటు పడినట్లే. ఇది మిషన్ భగీరథ లీకేజీ నీరు వెళ్లేందుకు స్థానికులు తీసిన కాలువ. వేములవాడ మున్సిపల్ పరిధి నాంపల్లి శివారులోని కరీంనగర్–సిరిసిల్ల ప్రధాన రహదారిని ఆనుకుని శాలరామన్నపల్లి దారిలో ఇలా పారుతోంది. అధికారులకు పలుసార్లు విన్నవించినా పట్టించుకోకపోవడంతో స్థానికులే ఈ కాలువ తీశారు. రాత్రిపూట దోమలు ఇళ్లలోకి వస్తున్నాయని వారు వాపోతున్నారు. తమ స్థలంలో నీరు చేరి కుంటలా మారిందని భూ యజమానులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు పట్టించుకుని మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీకి మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

నిధులు మంజూరు చేయాలి



కేంద్రమంత్రి బండి సంజయ్‌కి వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

గంభీరావుపేట: మండలంలోని రాజేశ్వర్‌నగర్‌లో సీతారామస్వామి ఆలయం ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని బీజేపీ నాయకులు శనివారం కేంద్రమంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించి నిధుల మంజూరుకు కృషిచేస్తానని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. వినతిపత్రం అందించిన వారిలో బీజేపీ నాయకులు యెటేందర్, ఒడ్డెర సంఘం మండల అధ్యక్షుడు పిట్ల బాబు, మాజీ ఎంపీటీసీ ఉమ్మారెడ్డి శంకర్‌రెడ్డి, అల్లెపు బాబు, నాబార్డ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట: కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌ను శనివారం బీజేపీ మండల నాయకులు ఆయన నివాసంలో కలిశారు. మండలంలోని పలు సమస్యలపై కేంద్రమంత్రికి వివరించారు. కార్యక్రమంలో బీజేపీ మండల కన్వీనర్ దేశెట్టి శ్రీనివాస్, పార్టీ కార్యకర్తలు అమ్ముల అశోక్, భూమల అనిల్‌కుమార్, కమలాకర్ రావు తదితరులు ఉన్నారు.

బహుమతులు అందజేత

సిరిసిల్లకల్చరల్: ప్రభుత్వ జూనియర్ కళాశాల (కోఎడ్యుకేషన్) విద్యార్థులు వంటల పోటీల్లో రాష్ట్ర స్థాయిలో రెండో స్థానంలో నిలిచి ప్రతిభచాటారు. హైదరాబాద్‌కు చెందిన లియో అకాడమీ ఆఫ్ హాస్పిటాలిటీ అండ్ టూరిజమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బడ్డింగ్ చెఫ్ పోటీల్లో కళాశాల విద్యార్థులు ద్వితీయ స్థానంలో నిలిచారు. వీరికి ప్రశంసపత్రాలతో పాటు రూ.5వేల నగదు, డిస్ట్రిక్ గ్రావిటీ అడ్వెంచర్ పార్క్ ప్రవేశ పాస్‌లు బహుమతులు గెలుచుకున్నారు. శనివారం కళాశాల ప్రాంగణంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి శ్రీనివాస్ అధ్యాపకుల సమక్షంలో బహుమతులు అందజేసి విద్యార్థులను అభినందించారు. కళాశాల పూర్వ విద్యార్థి, డిగ్రీ లెక్చరర్ రాంచంద్రం సౌజన్యంతో విద్యార్థులకు మెటీరియల్‌ను అందజేశారు. ప్రిన్సిపాల్ కనకశ్రీ విజయ రఘునందన్, అధ్యాపకులు శ్రీధర్, బుర్ర వెంకటేశం, వివేకానంద, శ్రీనివాసరావు, ఆంజనేయులు, సరోజన, వెంకటేశ్, పాల్గొన్నారు.

ఘనంగా లక్ష్మీనర్సింహస్వామి కల్యాణం

ముస్తాబాద్: మండలంలోని చీకోడులో శ్రీ లక్ష్మీ నర్సింహస్వామి ఆలయ కల్యాణ మండపాన్ని శనివారం ప్రారంభించారు. భక్తుల విరాళాలతోపాటు ప్రభుత్వ సహకారంతో రూ.32లక్షల వ్యయంతో కల్యాణ మండపాన్ని నిర్మించామని గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం గణపతి హోమం, శ్రీలక్ష్మీ నర్సింహస్వామి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించామన్నారు. ఆలయ అర్చకులు లక్ష్మీ నర్సింహాచారి తదితరులు పాల్గొన్నారు.



గణపతి హోమం నిర్వహిస్తున్న భక్తులు

మండలస్థాయి క్రీడా పోటీలు



బోయినపల్లి: క్రీడాపోటీల్లో విజేతలు

బోయినపల్లి: మండలంలోని కోరెంలో చెన్నాడి మార్తాండరావు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం పాఠశాల విద్యార్థులకు మండలస్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ చెన్నాడి రాజ్యలక్ష్మి మాట్లాడుతూ మార్తాండరావు ట్రస్ట్ ద్వారా దత్తత పాఠశాలల్లో ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఎంఈవో ఎస్.శ్రవణ్‌కుమార్, చెన్నాడి రాముబాబు, చెన్నాడి అమిత్‌కుమార్, సి.రామరాజు, మాజీ ఎంపీటీసీ డబ్బు మమత, డబ్బు సృజన్‌రెడ్డి, ఆనందరెడ్డి, స్వామిరెడ్డి, పీఆర్వో జోగినిపల్లి సంపత్‌రావు తదితరులు పాల్గొన్నారు.

గన్నీ సంచులు గాలికి..



చందుర్తి : మండలంలోని బండపల్లిలో ధాన్యం కొనుగోలు ముగిసి 15రోజులైనా గన్నీ సంచులను తిరిగి వాపసు పంపించాల్సిన కొనుగోలు కేంద్రం నిర్వాహకులు పట్టించుకోకుండా గాలికొదిలేశారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం కొనుగోలు వచ్చిన కమీషన్‌ల సగానికి పైగా గన్నీ సంచుల డబ్బులు చెల్లించేందుకు పోతున్నాయని చెప్పడానికి ఇదే నిదర్శనం. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చే లాభం కన్నా గన్నీ సంచుల లెక్క చూపకుండా చెల్లించే డబ్బులు అధికమవుతున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు.

గ్రామసభలు

ఇల్లంతకుంట: మండలంలోని అనంతారం గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామసభను ఎంపీడీవో శశికళ ఆధ్వర్యంలో నిర్వహించారు. 2025 – 2026కు సంబంధించిన గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై గ్రామసభ ఏర్పాటు చేశారు. వీటితోపాటు రేపాక, పొత్తూరు, గాలిపెల్లి, సోమారంపేట, చిక్కుడువానిపల్లి, తదితర గ్రామాల్లో గ్రామ సభలు జరిగాయని ఎంపీడీవో తెలిపారు. ఆయా గ్రామాల కార్యదర్శులు, ప్రత్యేకాధికారులు, మాజీ ఎంపీటీసీలు, గ్రామస్తులు పాల్గొన్నారు

వాయిదాపడిన గ్రామసభ

ముస్తాబాద్: ముస్తాబాద్ మేజర్ పంచాయతీ గ్రామ సభ ప్రత్యేకాధికారి సురేశ్ అధ్యక్షతన నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి రమేశ్, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు మినహా ప్రజలు హాజరు కాలేదు. దీనిపై కాంగ్రెస్ నాయకుడు దీటి నర్సింలు అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రజలకు సమాచారం ఇచ్చి మరోసారి గ్రామసభ నిర్వహించాలన్నారుర. ఆరు నెలల క్రితం బ్లీచింగ్ సంచులు అపహరణకు గురయ్యాయని, అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. దీనికి ప్రత్యేధికారి స్పందిస్తూ గ్రామసభకు ఎక్కువ మంది హాజరయ్యేలా చూసి మరోరోజు గ్రామసభ నిర్వహించాలని తీర్మానించారు.

రేపు పౌరహక్కుల దినోత్సవం

వేములవాడరూరల్: మండలంలోని తుర్కాషినగర్‌లో ఈనెల 30న పౌరహక్కుల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ సుజాత తెలిపారు. ఉదయం 10.30 గంటలకు గ్రామంలోని ప్రధాన కూడలి వద్ద ఈకార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.

ముస్తాబాద్: గూడెంలో సివిల్స్ రైట్స్ డేను 30న నిర్వహించనున్నట్లు తహసీల్దార్ సురేశ్ తెలిపారు. అన్నిశాఖల అధికారులు హాజరుకావాలని కోరారు.

వేములవాడ సమాచారం



వేములవాడ రాజన్న సన్నిధిలో శనివారం భక్తుల రద్దీ కొనసాగింది. సాయంత్రం 4 గంటల వరకు వసతి గదుల సమాచారం.

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	0	1,680
భీమేశ్వర సదన్ ఏసీ	05	1,344
భీమేశ్వర సదన్ సూట్స్	0	1,680
భీమేశ్వర గెస్ట్‌హౌస్	0	2,800
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	01	1,008
నందీశ్వర నాన్ఏసీ	0	560
నందీశ్వర సూట్స్	0	2,800
లక్ష్మీగణపతి కాంప్లెక్స్	02	448
పార్వతీపురం స్పెషల్	01	672
పార్వతీపురం సాధారణ	03	336

– వేములవాడ

అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం కృషి



ముస్తాబాద్‌లో చెక్కులు పంపిణీ చేస్తున్న బాల్‌రెడ్డి



ఎల్లారెడ్డిపేటలో చెక్కులు పంపిణీ చేస్తున్న నాయకులు

ముస్తాబాద్: రాజకీయాలకతీతంగా కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేస్తుందని పార్టీ మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రలోని పార్టీ కార్యాలయంలో పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను శనివారం పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ఇందిరమ్మ ఇళ్లు అందిస్తుందన్నారు. ఆరోగ్య శ్రీ బీమా మొత్తాన్ని పెంచి పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఇక్కడ ముద్దం రాజు, గన్నె భానురెడ్డి, బాల్‌రెడ్డి, అంజనేయులు, నవీన్ తదితరులున్నారు.

నిరుపేదలకు వరం సీఎంఆర్ఎఫ్

ఎల్లారెడ్డిపేట: సీఎం సహాయనిధి నిరుపేదలకు వరంగా మారిందని కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి వంగ గిరిధర్‌రెడ్డి అన్నారు. మండలంలోని సింగారం, రాచర్లగొల్లపల్లి, ఎల్లారెడ్డిపేట, బండలింగంపల్లి గ్రామాల్లో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను నాయకులు పంపిణీ చేశారు. ఇక్కడ నాయకులు నంది కిషన్, అంతర్పుల గోపాల్, చెన్ని బాబు, రవీందర్ రెడ్డి, గన్న మల్లారెడ్డి, ద్యాగం లక్ష్మీనారాయణ, మేగి నర్సయ్య, గంట బుచ్చాగౌడ్, రాములు, నర్సాగౌడ్, ఉస్మాన్‌నాయక్ తదితరులున్నారు.

విద్యార్థులు ఒత్తిడి తగ్గించుకోవాలి

చందుర్తి: ధ్యానం, వ్యాయామం ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని హార్ట్ ఫుల్‌నెస్ శిక్షకుడు మంచాల గణేశ్ అన్నారు. మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు హార్ట్ ఫుల్‌నెస్‌పై విద్యార్థులకు శనివారం అవగాహన కల్పించారు. విద్యార్థులు ఒత్తిడి తగ్గించుకునేందుకు విశ్రాంతి మార్గమని, అతిగా ఆలోచన చేయకూడదన్నారు. విశాంత్రి తీసుకుని ఒత్తిడిని తగ్గించుకుంటే విద్యార్థులు అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చన్నారు. శిక్షణ నిపుణుడు వి.మోహన్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న గణేశ్

మన్మోహన్ సింగ్‌కు నివాళి

కోనరావుపేట: మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతిపట్ల ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, ఏఎంసీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, డైరెక్టర్లు బాశెట్టి నాగరాజు, అజీమ్, ప్రభాకర్, వాల్యా, మాజీ జెడ్పీటీసీ గొట్టె రుక్మిణి, నాయకులు గోపాల్, నందూగౌడ్, రవీందర్, సత్యం, దేవరాజు, లక్ష్మారెడ్డి, శంకర్, శ్రీధర్, పంతులు నాయక్ తదితరులున్నారు.

ఎల్లారెడ్డిపేట: మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ మృతిపట్ల కాంగ్రెస్ నాయకులు కొవొత్తులతో భారీ ర్యాలీ నిర్వహించి ఘన నివాళి అర్పించారు. మండలకేంద్రంలోని పాత బస్టాండ్ నుంచి కొత్త బస్టాండ్ వరకు కొవొత్తులతో ర్యాలీ తీశారు. నాయకులు పందిర్ల లింగంగౌడ్, చందు, బండారి బాల్‌రెడ్డి, గంట వెంకటేశ్‌గౌడ్, గుర్రపు రాములు, శ్రీనివాస్‌గౌడ్, నవాబ్, నర్సయ్య తదితరులున్నారు.

వీర్నపల్లి: మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతిపట్ల సంతాప సభ నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఇక్కడ కాంగ్రెస్ నాయకులు, తదితరులున్నారు.



కోనరావుపేట : మన్మోహన్ సింగ్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



వీర్నపల్లి : మండలకేంద్రంలో నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

పరామర్శ



ఎల్లారెడ్డిపేట: మండలంలోని నారాయణపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ లింగాల అంజాగౌడ్ భార్య వరలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, బాధిత కుటుంబాన్ని శనివారం బహుభాష వేత్త, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత నలిమెల భాస్కర్ పరామర్శించారు. ఆమె మృతికిగల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట నలిమెల సత్యం, పంతం రామచంద్రం, కిషన్, మల్లేశం తదితరులు ఉన్నారు.